భద్రతకు పెద్దపీట వేయాలి

- సిటీ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

చార్మినార్, డిసెంబర్ 21: శాంతి భద్రతల పరిరక్షణకు పెద్దపీట వేయాలని హైదరాబాద్ పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి సూచించారు. చార్మినార్ పోలీసు స్టేషన్‌ను గురువారం ఆయన సందర్శించారు. పీఎస్‌లో రికార్డులు పరిశీలించిన సీపీ.. స్టేషన్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పీఎస్ పరిధిలోని మార్కెట్ ప్రాంతాల్లో నేరాలు అదుపు చేసేందుకు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. మదీనా, పత్తర్‌ఘట్టి తదితర ప్రాంతాల్లోని మార్కెట్ ప్రాంతాల్లో వ్యాపార కొనుగోళ్ల కోసం వచ్చి వెళ్లేవారితో పాటు స్థానికంగా ఉన్న వారి భద్రతకు పెద్దపీట వేయాలని సీపీ ఆదేశించారు. వ్యాపారస్తులకు ఇబ్బందులు కలిగించేలా ఎవరు యత్నించినా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. శాంతి భద్రతలకు ప్రజలు సహకరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రౌడీషీటర్ల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీఎస్‌ను సందర్శించిన వారిలో సీపీ శ్రీనివాస్‌రెడ్డితో పాటు దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య, అదనపు డీసీపీ షేక్ జహంగీర్, ఏసీపీ రుద్ర భాస్కర్, ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన అనంతరం అధికారులతో సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

బైక్ పార్కింగ్‌పై తలెత్తిన వివాదం..

ఇరువర్గాల మధ్య గొడవ.. యువకుడి హత్య

దుండిగల్ పీఎస్ పరిధిలో ఘటన

దుండిగల్, డిసెంబర్ 21: బైక్ పార్కింగ్‌పై చెలరేగిన వివాదం.. ఓ యువకుడి హత్యకు దారితీసింది. ఈ ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన నాగశివ (29) ఉపాధి కోసం నగరానికి వచ్చి జగద్గిరిగుట్టలోని సోమయ్యనగర్‌లో నివాసముంటున్నాడు. క్యాటరింగ్ పనులు చేస్తూ ఉపాధిని పొందుతున్నాడు. గురువారం ఓ కార్యక్రమానికి సంబంధించి వంటచేయాల్సి ఉండగా.. తన స్నేహితుడు మహ్మద్ సొహెన్ సమీర్‌తో కలిసి వర్కర్ కోసం డీ.పోచంపల్లిలోని కృష్ణానగర్‌కు వెళ్లారు. వర్కర్ హరీశ్ ఇంటి ముందు బైక్ పార్కింగ్ చేశారు. హరీశ్ లేకపోవడంతో ఇంటి ముందు బైక్‌ను పార్కింగ్ చేసి.. ఆ బైక్‌పై కూర్చొని హరీశ్ కోసం వేచి చూస్తున్నారు. అదే సమయంలో పక్కనే నివాసముంటున్న బగిడి అనూష్ సెప్టిక్ ట్యాంకర్‌ను డ్రైవింగ్ చేస్తూ వచ్చాడు. బైక్ అడ్డుగా ఉండటంతో పక్కకు తీయాలంటూ గద్దించాడు. బండిపక్కకు తీయమంటావా..? నేనెవరో తెలుసా..? జగద్గిరిగుట్టలో పెద్ద రౌడీని.. అంటూ మహ్మద్ సొహెన్ సమీర్ దురుసుగా సమాధానమిచ్చాడు. దీంతో వీరి మధ్య గొడవ జరిగింది. ఆగ్రహించిన అనూష్.. తన సహచరులైన అరున్‌సింగ్, విజయ్ సింగ్, ఆసీస్‌చౌదరి, రాహుల్, అనురాగ్‌టాక్‌కు ఫోన్‌చేసి సంఘటనా స్థలానికి పిలిపించాడు. అనంతరం ఆరుగురు కలిసి నాగశివ, సమీర్‌పై దాడికి దిగడంతో వారిద్దరు అక్కడి నుంచి పారిపోయారు. అయినప్పటికీ విడువకుండా వెంటపడిన అనూష్, అతడి సహచరులు నాగశివను గండిమైసమ్మలోని కల్లు కాంపౌండ్ వద్ద పట్టుకొని చితకబాదారు. అంతటితో ఆగకుండా వారి చేతులకు ఉన్న కడియాలతో కొట్టడంతో నాగశివ అక్కడే ప్రాణాలు విడిచాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ వైద్యశాలకు తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ హత్యకు కారకులైన ఆరుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిసింది.

కొవిడ్ వ్యాక్సిన్‌పై కీలకోపన్యాసం

సిటీబ్యూరో, డిసెంబర్ 21(నమస్తే తెలంగాణ): తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఈ నెల 27న సాయంత్రం 4 గంటలకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో భారత కొవిడ్ వ్యాక్సిన్ శకం అంశంపై జాతీయ స్థాయి చర్చాగోష్ఠి జరగనున్నది. ఐఐసిటీలోని వివేకానంద ఆడిటోరియంలో డా.ఎంవీఎన్ శిరోడ్కర్ స్మారక ఉపన్యాసంలో భాగంగా పద్మశ్రీ డా. బల్‌రాం రాఘవ ప్రసంగించనున్నారు. ప్రముఖ క్లినిసియన్ సైంటిస్ట్‌గా గుర్తింపు పొందిన డా. బల్‌రాం రాఘవ కొవిడ్ వ్యాక్సిన్ అభివృద్ధిలో ముఖ్య భూమికను పోషించారు. ఈ అంశంలో భారత్ సాధించిన విజయాలు, చేసిన కృషి వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారని తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ జనరల్ సెక్రటరీ ఎస్. సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు.

నకిలీ సర్టిఫికెట్లు విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

సిటీబ్యూరో, డిసెంబర్ 21(నమస్తే తెలంగాణ)/పీర్జాదిగూడ: డబ్బులిస్తే చిటికలో దేశంలోని వివిధ యూనివర్సిటీల పేరుతో నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి ఇస్తున్న ఇద్దరిని ఎల్బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. మంచిర్యాలకు చెందిన ముదం రవి, సయ్యద్ నౌసద్ పంజాబ్‌లో ఉండే నకిలీ సర్టిఫికెట్ల తయారీ దారుడితో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. డిగ్రీ సర్టిఫికెట్లను రూ. లక్ష నుంచి రూ. 1.5 లక్షలిస్తే చిటికలో తెచ్చిస్తున్నారు. విశ్వసనీయ సమాచారంతో ఎల్బీనగర్ ఎస్‌ఓటీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ బృందం మేడిపల్లిలో ఇద్దరు నిందితులను అరెస్టు చేయగా.. పంజాబ్‌కు చెందిన వ్యక్తి పరారీలో ఉన్నాడు. వారి వద్ద నుంచి ఝార్ఖండ్(క్యాపిటర్ యూనివర్సిటీ), యూపీ (వీబీఎస్ పూర్వంచల్ యూనివర్సిటీ), ఢిల్లీ (రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, రాజీవ్ గాంధీ ఇండస్ట్రీయల్ అండ్ ట్రైనింగ్ సెంటర్ డిప్లొమా సర్టిఫికెట్), వారణాసి (మహాత్మాగాంధీ కాసి విద్యాపీఠ్), హైదరాబాద్(తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ), డీసీపీ బ్యాంక్ సర్టిఫికెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు తదుపరి విచారణను మేడిపల్లి పోలీసులకు అప్పగించారు.

జియాగూడలో దారుణ హత్య

జియాగూడ, డిసెంబర్ 21: జియాగూడలో ఓ వ్యక్తిని బండరాయితో హతమార్చి, అనంతరం మృతదేహాన్ని గుర్తు పట్టకుండా పెట్రోల్ పోసి తగులబెట్టారు. ఈ ఘటన కుల్సుంపురా పోలీసు స్టేషన్ పరిధిలో గురువారం తెల్లవారుజామున జరిగింది. ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ కథనం ప్రకారం.. ఇమామ్‌పురా ముస్లిం గ్రేవ్ యార్డ్ పక్కన ఉన్న నిర్మానుష్య ప్రాంతంలోని చెత్తకుండి పక్కన కాలిపోయిన స్థితిలో ఓ వ్యక్తి మృతదేహం పడి ఉంది. సమాచారం అందడంతో పోలీసులు అక్కడికి వెళ్లి మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నదని, త్వరలోనే కేసును ఛేదిస్తామని ఇన్‌స్పెక్టర్ తెలిపారు. హత్య జరిగిన ప్రాంతాన్ని కుల్సుంపురా ఏసీపీ మహ్మద్ జావీద్ సందర్శించి పరిశీలించారు.

నేటి నుంచి.. పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు

సిటీబ్యూరో, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ) : జేఎన్‌టీయూ ఈ నెల 22, 23 తేదీల్లో రెండు రోజుల గ్లోబల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తున్నది. జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థులను తిరిగి తమ యూనివర్సిటికి తీసుకురావడానికి ఈ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు ఆ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కట్టా నరసింహారెడ్డి తెలిపారు. గ్లోబల్ అలుమ్ని మీట్ ఏర్పాట్లపై గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీసీ మాట్లాడుతూ.. జేఎన్‌టీయూ పూర్వ విద్యార్థుల నుంచి కేవలం విరాళాలు మాత్రమే కాకుండా.. వారొక రోల్‌మోడల్‌గా ఉండే విధంగా నిలుపుతున్నామన్నారు. పూర్వ విద్యార్థుల విజయాలను గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే రీసెర్చ్, డెవలప్‌మెంట్ కోసం పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలు పొందవచ్చన్నారు. జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో విద్యా విధానాన్ని మరింత బలోపేతం చేసే క్రమంలో వారి సహాయం తీసుకుంటామన్నారు.

పూర్వ విద్యార్థుల నూతన భవనం..

ఈ సందర్భంగా యూనివర్సిటీ క్యాంపస్‌లో పూర్వ విద్యార్థుల నూతన భవనాన్ని వీసీ ప్రారంభించారు. ఇందులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఏర్పాటు చేసి, పూర్వ విద్యార్థుల సమాచారాన్ని అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ గోవర్ధన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్‌తో పాటు అలుమ్ని డైరెక్టర్ డాక్టర్ జె.సురేశ్ కుమార్, ఇతర ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

వినికిడి చికిత్సలో సిగ్నియా అగ్రగామి

సిటీబ్యూరో, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ): వినికిడి చికిత్స ఆవిష్కరణలో సిగ్నియా, డబ్ల్యూస్ ఆడియోలజీ గ్రూప్ విశిష్ట బ్రాండ్‌గా గుర్తింపు పొందినదని డబ్ల్యూఎస్ ఆడియోలజీ ఇండియా సీఈవో అవినాశ్ పవార్ అన్నారు. నగరంలో హియర్ సెన్స్ హియరింగ్ క్లినిక్ భాగస్వామ్యంతో సిగ్నియా తన 350వ బెస్ట్‌సౌండ్ సెంటర్‌ను గురువారం ప్రారంభించారు. సిగ్నియాతో చేతులు కలపడం తమకు ఎంతో గౌరవమని హియర్ సెన్స్ హియరింగ్ క్లినిక్ చీఫ్ ఆడియోలజిస్ట్ ఎస్.కౌశిక్‌ప్రభు అన్నారు.

SBI **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ శాఖ -1 (కోడ్: 05172)

2వ అంతస్తు, TSRTC కమ్యూటర్ అమినిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500 095 తెలంగాణ రాష్ట్రం. ఇ-మెయిల్ ఐడి: sbi.05172@sbi.co.in

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

[సెక్యూరిటీ ఇంటరెస్ట్ {ఎన్‌ఫోర్స్‌మెంట్} రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదువబడే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి భౌతిక స్వాధీనం చేసుకున్న దిగువ వివరించిన స్థిరాస్తులు **రుణగ్రహీత: శ్రీ సయ్యద్ ముజఫర్ హుస్సేన్ & శ్రీమతి సయ్యద్ హబీబా సుల్తానా, ఇరువురి** R/o. H.No. 1-6-113/1, ఆదర్శ్ నగర్, జహీరాబాద్, మెదక్- 502220 & 6-2-164/6, సఫైర్ క్యాజిల్, ఫ్లాట్ నం. 101, రెండవ అంతస్తు, P&T కాలనీ, గ్లెన్‌డేల్ అకాడమీ స్కూల్ దగ్గర, సన్‌సిటీ, బండ్లగూడ జాగీర్, రాజేంద్రనగర్, డాన్ బాస్కో నగర్, కె.వి. రంగారెడ్డి-500086 నుండి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి **21-12-2023 నాటికి రూ. 40,42,245/-(నలభై లక్షల నలభై రెండు వేల రెండు వందల నలభై ఐదు రూపాయలు మాత్రమే)** మరియు DRT-1, హైదరాబాద్‌లో O.A. 352/2022 డిక్రీ రేట్ ప్రకారం తదుపరి వడ్డీ, ఖర్చులతో సహా రాబట్టుకొనుట కొరకు **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన **16-01-2024**న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయడమైనది.

రిజర్వు ధర: **రూ. 50,00,000/-** (యాభై లక్షల రూపాయలు మాత్రమే) మరియు బయానా డిపాజిట్: **రూ. 5,00,000/-** (ఐదు లక్షల రూపాయలు మాత్రమే)

ఏవేని తెలిసిన తాకట్టు రుణభారాలతో స్థిరాస్తి సంక్షిప్త వివరణ

ఆస్తి ఐడి: SBIN00050217044: డాక్యుమెంట్ నం. 6516/2015, **తేది:** 04-12-2015 **ప్రకారం శ్రీ సయ్యద్ ముజఫర్ హుస్సేన్ & శ్రీమతి ఎస్. హబీబా సుల్తానాకు** చెందిన రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, ఇప్పుడు గండిపేట మండలం, బండ్లగూడ జాగీర్ గ్రామం & గ్రామ పంచాయతీ, P&T కాలనీ, సఫైర్ క్యాజిల్‌లో సర్వే నం. 96/2 & 96/3, బ్లాక్- స్పెషల్, ప్లాట్ నం. 164/6పై 330 చ.గజాల విస్తీర్ణపు మొత్తం ప్లాట్‌లో 80 చ.అడుగుల కార్ పార్కింగ్‌తో 33 చ.గజాల విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కామన్ ఏరియా కలుపుకుని 1310 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తులో నివాస ఫ్లాట్ నం. 101 యావత్తూ మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఖాళీ, మెట్లు మరియు లిఫ్ట్, **తూర్పు:** ఫ్లాట్ నం. 102, **పడమర:** ఖాళీ.

క్రో-ఆర్డినేట్స్: 17.35942 N, 78.40023 E
17°21'33.9"N 78°24'00.8"E; https://maps.app.goo.gl/XYxH2wGt4aeeTAiv5?g_st=ig

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: లేవు

లిజర్వు ధర : రూ. 50,00,000/-; బయానా: రూ. 5,00,000/-; బిడ్ పెంపుదల రూ. 50,000/-
వేలం తేది: 16.01.2024, సమయం: ఉ॥ 10.30 గం. నుండి మ॥ 02.30 గం॥ వరకు. 10 నిలు ఆటోఎక్స్‌టెన్షన్‌తో

గమనిక: ఎ) అన్ని వర్తించు పన్నులు, విద్యుత్ బిల్లులు, స్టాంప్ డ్యూటీలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, ఫీజులు మొదలగునవి గెలుపొందిన బిడ్డరు భరించాలి.
1) పై ఆస్తి ఇ-వేలంలో పాల్గొనుటకు వేలం తేదీకి ముందుగా **http://ibapi.in->Bidders Registration** లేదా బ్రౌజర్‌లో **URL: https://www.mstcecommerce.com/ Auctionhome/ ibapi/index.jsp** అని టైపు చేయుట ద్వారా కాగోరు బిడ్డర్లు తమకు తాము నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.
2) నిర్వహించబడే వేలం కొరకు ప్రాసెస్ విధానం తెలుసుకొనుటకు **"Buyer Guide for Login & Registration"** సెక్షన్‌లో ఏర్పాటు చేయబడిన వీడియోలు / ఫోటోలు డౌన్‌లోడ్ చేసుకొనుటకు కాగోరు కొనుగోలుదారులకు సూచించడమైనది.
3) అమ్మకం సవిరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **URL: https://ibapi.in** లో ఏర్పాటు చేసిన లింక్‌ను దర్శించి, వేలం తేదీని **ALL** అని, బ్యాంకును **SBI BANK** అని సెలెక్ట్ చేసి, నియమ నిబంధనలను యాక్సెప్ట్ చేసి ఆస్తిని సెర్చ్ చేయాలి.
4) తదుపరి వివరాల కొరకు **15-01-2024**న సా॥ **5.00** గం.లోగా ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏదేని పనిరోజున దిగువ అధికారులను సంప్రదించగలరు:

1. శ్రీ ఆర్. శ్రీనివాస్, చీఫ్ మేనేజర్: మొబైల్ నెం. 9246187018 & శ్రీ సంటీప్ పరిడాల,మేనేజర్: మొబైల్ నెం. 8985903747

తేది: 21-12-2023, ప్రదేశం: హైదరాబాద్ **సం/- అధీకృత అధికారి, SBI, SARB-1, కోఠి, హైదరాబాద్**

TELANGANA STATE CO-OPERATIVE APEX BANK LTD.
(State Govt. Partnered Scheduled Bank); # 4-1-441, Troop bazar, Hyderabad-500 001, BRCC, Bkg. Department. Ph.: 040-24685557, Fax: 040-24685610; www.tscab.org

222nd GOLD AUCTION NOTICE

Public auction of pledged gold ornaments pertaining to the Gold Loan defaulters under Normal and Commercial gold loans as per the list given below will be held at the Bank's Head Office premises situated at Troop Bazar, Hyderabad on **29.12.2023.** The EMD of Rs. 10,000/- will be collected in Cash on production of PAN & Residence Proof (Xerox) along with originals between **01.00 PM and 01.30 PM** and the auction will begin **at 01.30 PM.** Publication charges will be loaded for the loan A/Cs published today and closed on or after **22.12.2023.** The Bank has right to cancel / postpone the auction without any notice. **Further GST @ 3% will be charged on the bid amount as per the directions of Government of India.**

MALAKPET BRANCH: (1) 787/25281, Mr Ibrahim Ali Khan, 16-8-52/1, Chanchalguda, Saidabad, Hyd. (2) 787/25639, Mr Mohammed Shujaath Hussain, F.No.204, Zain Estates, Ameen Colony, Saidabad, Hyd. (3) 787/25656, Mrs Maseraunnisa, H.No.16-3-993/A/1/A, Chanchalguda, Hyd. (4) 787/25657, Mrs Maseraunnisa, H.No.16-3-993/A/1/A, Chanchalguda, Hyd. (5) 787/25661, Mr Mohammed Shujaath Hussain, F.No.204, Zain Estates, Ameen Colony, Saidabad, Hyd. (6) 787/25780, Mrs Fahmeeda Aziza, H.No.23-5-168/1, Laldarwaza, Hyd. **VIDYUTSOUDHA BRANCH:** (1) 787/6695, Mrs A.Annapurna, Prem Nagar, Near Sai Baba Temple, Khairatabad, Hyd. (2) 787/6700, Mrs A.Annapurna, Prem Nagar, Near Sai Baba Temple, Khairatabad, Hyd. **SAIDABAD BRANCH:** (1) 787/34532, Mr Md Mukarram Ahmed, Central Bank Lane, Yakutpura, Hyd. (2) 787/34537, Mrs Varikuppala Manjula, 16-2-835/122/71, Gandhi Nagar, Malakpet, Hyd. (3) 787/34568, Mr Md Mukarram Ahmed, Central Bank Lane, Yakutpura, Hyd. (4) 787/34569, Mr Md Mukarram Ahmed, Central Bank Lane, Yakutpura, Hyd. (5) 787/34574, Mrs P.Padmavathi W/o P.Gopala Krishna, C-37, B-Block, Malakpet, Hyd. (6) 787/34613, Mrs Bharathi Devi Reddy, Madhava Nagar, Saidabad, Hyd. (7) 787/34614, Mrs Bharathi Devi Reddy, Madhava Nagar, Saidabad, Hyd. (8) 787/34618, Mr M.Srimannarayana, P.No.22A&B, F.No.304, Shivapuri Colony, Kothapet, Hyd. (9) 787/34652, Mrs Bojja Magamma, Gandhi Nagar, Asmangadh, Malakpet, Hyd. **HIMAYATHNAGAR BRANCH:** 787/21070, Mr Pilli Satish Anand, H.No.8-2-293/82/A/28, Jubilee Hills, Hyd. **TARNAKA BRANCH:** (1) 787/18456, Mrs Amrutha Turka, 12-15-119, Manikeshwar Nagar, Hyd. (2) 787/18511, Mr Peddi Srinivas, St.No.8, Beside Andhra Bank, Tarnaka, Sec-bad. (3) 787/18521, Mrs Tirumala Venkata Lakshmi, H.No.12-13-660, St.No.14, Nagarjuna Nagar, Tarnaka, Sec-bad. **MASAB TANK BRANCH:** (1) 787/24836, Syed Khwaja Wasim, 8-2-618, F.No. L2, Lakeview Apts, Banjara Hills, Hyd. (2) 787/24899, Amreen Parveen, 8-2-676/1/B/C/31, Sri Ram Nagar, Banjara Hills, Hyd. **CHARMINAR BRANCH:** (1) 787/32584, Syed Hasan Ali, H.No. 22-4-352/B, Alija Kotla, Shadi Lal Lane, Charminar. (2) 787/32587, Syeda Ameena Butool, H.No. 22-3-381/5, ELCHI Baig Kaman, Charminar. (3) 787/32612, Mohammed Mazher Ahmed, H.No. 18-13-132/GN/18, Ghouse Nagar, Bandlaguda, Hyd. (4) 787/32675, Sameera Ummе Hala, H.No. 22-3-381/5, MIR Chowk, ELCHI Baig Kaman, Charminar. (5) 787/32704, Syed Sayeed, H.No. 17-3-198/2/121/A, Sadath Nagar, Charminar. (6) 787/32711, Mohammed Abdul Sattar, H.No. 17-4-140, Bada Bazar, Yakutura, Charminar. (7) 787/32712, Sultan Ali Khan, H.NO. 172-1136/29, Madanapet, Yakuthpura, Charminar. (8) 787/32719, Hyderi Begum, H.No. 17-3-220/1, Rangeli Khidki, Yakuthpura, Charminar. **VENGAL RAO NAGAR BRANCH:** (1) 787/24468, Andugula Shalini, H.No. 8-3-229/678//1009/590, N S B Nagar S RP Hills, Khairatabad. (2) 787/24503, Barla Appalanaidu, B-22, Vengal Rao Nagar, Hyd. **KAMALA NAGAR BRANCH:** 785/7669, Mr Ramavath Ranga, H.No.5-5-93, Vanasthal Hills, V.Puram, Hyd. **JUBILEE HILLS BRANCH:** (1) 787/28443, Mrs Dindi Parvathamma, Bagath Sing Colony, Filmnagar, Hyd. (2) 787/28573, Mr Atla Yugundhar Reddy, P.No.19, G-2, Radhika Residency, Jubilee Hills, Hyd. (3) 787/28581, Mrs Chejarla Raja, Sri Krishna Nagar, Yousufguda, Hyd. (4) 787/28584, Mr Gaddam Nilay Ram, Gurukrupa Apts, Vasanthapuri Colony, Malkajgiri, Hyd. **HEAD OFFICE:** 787/11775, Mr M.Vijaya Kumar, Old Top Khana, Near Osmangunj, Goshamahal, Hyd. **GACHBOWLI BRANCH:** (1) 785/416, Mrs B.Madhavi, H.No.4-1182/15, Marthanda Nagar, New Hafeezpet, Miyapur, Hyd. (2) 787/10104, Mr Mangali Ramulu, Kannayalal Complex, Shop No.3, Gachibowli, Hyd. (3) 787/10148, Mr Mangali Ramulu, Kannayalal Complex, Shop No.3, Gachibowli, Hyd. (4) 787/10178, Mr SK Gowhar, Qtr No.2, Type Block No.2, Mannu Campus, Gachiblwoli, Hyd. (5) 787/10187, Mrs Sabana Begum, Basara Taraka Nagar, Jubilee Hills, Hyd. **BANDLAGUDA BRANCH:** (1) 787/7040, A. Vijaya Laxmi, H.NO. 2-3-380, Co-Op Bank Colony, Nagole, Hyd. (2) 787/7045, A. Vijaya Laxmi, H.NO. 2-3-380, Co-Op Bank Colony, Nagole, Hyd. (3) 787/7049, A. Vijaya Laxmi, H.No. 2-3-380, Co-Op Bank Colony, Nagole, Hyd. (4) 787/7056, M. Pravalika, H.NO. 5-20, Quthbullapur, Hayathnagar, Kuntloor, Hyd. (5)787/7073, Baigalla Ramesh, H.No. 2-59, Thatti Annaram, Bandlaguda, Nagole, Hyd.

Sd/- Dy. GENERAL MANAGER, (BRCC)